Adab-e-Azdewaz
(Telugu)

దాంపత్య నియమాలు

రచన

సయ్యద్ అహ్మద్ ఉరూజ్ ఖాద్రి

అనువాదం

యం.డి. ఉస్మాన్ ఖాన్

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడయిన అల్లాహ్ పేరుతో

దాంపత్య నియమాలు

నవవధువుతో తొలి పరిచయం సందర్భాన వరుడు ఆమెపట్ల అమిత మైన ప్రేమానురాగాలు వ్యక్తం చేయాలి. చొరవకు, చెలిమికి ప్రేమానురాగాలే రాచబాట. నవవధువుకు పాలను లేదా పళ్ళరసాన్ని స్వహస్తాలతో అందించాలి. మదీనాలో హజ్రత్ ఆయిషా (రజి) వివాహం దైవప్రవక్త (స)తో జరిగినప్పుడు వారి తొలి పరిచయం వివరాలు హదీసు గ్రంథాల్లో ఇలా ఉన్నాయి:

హజ్రత్ అస్మా బిన్త్ యజీద్ ఇలా చెప్పారు : 'నేను నవవధువయిన ఆయిషాను ముస్తాబుచేసి దైవప్రవక్తను గదిలోకి రమ్మని పిలిచాను. ఆయన వచ్చి ఆయిషా పక్కన కూర్చున్నారు. తరువాత పాలతో నిండిన పాత్రొకటి అక్కడికి తీసుకురాబడింది. ఆయన కొన్ని పాలు తాగి ఆ పాత్రను ఆయిషాకు అందించారు. ఇంతకుముందు నుంచే సిగ్గుపడుతున్న నవవధువు ఆయిషా మరింత సిగ్గుతో కుంచించుకుపోతూ తల కిందికి దించుకున్నారు. దైవప్రవక్త శుభ హస్తాలతో అందిస్తున్న పాలపాత్రను స్వీకరించమని నేను చిరుకోపం ప్రదర్శించాను. ఆమె వెంటనే ఆ పాత్ర అందుకొని కొన్నిపాలు తాగింది. తరువాత దైవప్రవక్త ఆయిషాతో ఆ పాత్రను నీ స్నేహితురాళ్ళకు ఇవ్వమన్నారు. అప్పుడు నేను 'దైవప్రవక్తా! మీరా పాత్రలోని మరికొన్ని పాలు తాగి, మీ శుభ హస్తాలతో నాకు ఇవ్వండి' అన్నాను. ఆయన (సల్లం) అలాగే చేశారు.

అప్పుడు నేనా పాత్ర తీసుకొని మోకాళ్ళపై కూర్చున్నాను. తరువాత పాత్రను నా నోటి దగ్గరకు తీసుకొని ఆయన తాగిన చోటనే పెదవులు ఆనించి పాలు తాగాను. అప్పుడు నా పక్కన మరికొందరు స్త్రీలూ కూర్చొని ఉన్నారు.

దైవప్రవక్త ఆ పాత్రను వారిక్కూడా ఇవ్వమన్నారు. కాని ఆ స్త్రీలు తమకు ఆకలిగా లేదన్నారు. అప్పుడాయన 'ఆకలిని, అబద్ధాన్ని ఏకం చేయకండి' అన్నారు. (మస్నదెఅహ్మద్1, మస్నదె హమీద్2)

భార్య తలపై చేయిపెట్టి దుఆ చేయడం

భర్త తన భార్య తలపై చేయిపెట్టి శుభాలు ప్రసాదించమని దైవాన్ని ప్రార్థించడం మంచిది. దైవప్రవక్త (సల్లం) ఇలా సెలవిచ్చారు. 'మీలో ఎవరైనా వివాహం చేసుకుంటే అతను తన భార్య ముంగురులపై చేయి ఉంచి కరుణా మయుడైన దైవాన్ని శుభాలు ప్రసాదించమని ఇలా దుఆ చేయాలి:

"అల్లాహుమ్మ ఇన్ని అస్'అలుక ఖైరహా వఖైర మాజబుల్'తహా అలైహి వ అవుజుబిక మిన్ షర్రిహా వషర్రిమా జబల్'తహా అలైహ్."

భార్యా భర్తలు రెండు రకాతుల నమాజు చేయాలి

(అ) అబూ ఉసైద్ (రజి) వద్ద స్వేచ్ఛ పొందిన బానిస అబూ సయీద్ (రజి) ఉల్లేఖనం ఇలా ఉంది: "నేను బానిసగా ఉన్నప్పుడు వివాహం చేసుకున్నాను. అప్పుడు ప్రవక్త అనుచరుల్లో కొందరిని పిలిచాను. వారిలో అబ్దుల్లా బిన్ మస్'ఊద్, అబూజర్, హుజైఫాలు కూడా ఉన్నారు. అప్పుడు నమాజు వేళయింది. అబూజర్ ముందుకెళ్ళి ఇమామత్ చేయాలనుకున్నారు. కాని మిగతా సహచరులు నన్ను ఇమామత్ చేయమన్నారు. అప్పుడు నేను ఇమామత్ వహించి నమాజ్ చేశాను. నమాజ్ ముగిసిన తర్వాత వారు నాకిలా బోధించారు. 'నీ భార్య నీ దగ్గరికి వచ్చినప్పుడు ముందుగా నువ్వు రెండు రకాతుల నఫిల్ నమాజు చేసి ఆమె నుండి మంచిని చేకూర్చమని, ఆమెలోని కీడుల నుండి కాపాడమని దైవాన్ని వేడుకో. తరువాత ఆమెను సమీపించు."

(రచన:అబూబకర్ బిన్ షైబా)

(ఇ) షఫీఖ్ ఇలా అంటున్నారు: "అబూహారీజ్ అనే ఒకతను వచ్చి 'నేను ఒక పడుచు పిల్లను పెళ్ళి చేసుకున్నాను. కాని ఆమె నన్ను ద్వేషిస్తుందే

మోనని భయపడుతున్నాను' అన్నాడు. ఇది విని అబ్దుల్లా బిన్ మస్ఊద్ ఇలా అన్నారు: "ప్రేమానురాగాలు దైవం నుండి లభిస్తాయి. ద్వేషం, అసహ్యతలు షైతాన్ నుండి వస్తాయి. దేవుడు నీ కోసం ధర్మసమ్మతం చేసినదాని పట్ల షైతాన్ నీలో రోత కలిగించడానికి ప్రయత్నిస్తాడు. అందువల్ల నీభార్య ఇంటికి రాగానే, నీ నాయకత్వంలో నీ వెనుక రెండురకాతులు నఫిల్ నమాజ్ చేయ మని ఆమెను ఆదేశించు. తరువాత ఇలా ప్రార్థించు. ఓ అల్లా! నా భార్యను నాకు శుభప్రదమైనదిగా చెయ్యి. నన్ను ఆమెకు శుభప్రదమైనవాడిగా చెయ్యి. నువ్వు మమ్మల్ని కలిపి ఉంచినంతకాలం పరస్పరం మంచిగా మసలు కునేవాళ్ళుగా చెయ్యి. ఒకవేళ విడిపోవలసివస్తే మంచితనంతో విడి పోయేలా చెయ్యి." (డిటో, తిబ్రాని)

సంభోగానికి ముందు దుఆ

దైవప్రవక్త (సం) ఇలా ఉపదేశించారు : 'మీలో ఎవరైనా తన భార్యతో సంభోగించాలనుకున్నప్పుడు ఈ దుఆ పఠించాలి.'

'బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నబినషయ్‌తాన వజన్నిబిషయ్‌తాన మా రజఖ్‌నా.' **(బుఖారి, అబూ దావూద్, తిర్మిజి)**

(బిస్మిల్లా - దేవా! మమ్మల్ని షైతానుకు దూరంగా ఉంచు. మాకు ప్రసాదించే సంతానాన్ని కూడా షైతాన్ బారి నుండి కాపాడు)

ఈవిధంగా దైవాన్ని వేడుకొని కలిసిన తరువాత సంతానం కలిగితే ఆ సంతానాన్ని షైతాన్ ఎలాంటి నష్టం కలిగించలేడని, ఏమాత్రం సన్మార్గం తప్పించలేడని దైవప్రవక్త (సం) అన్నారు.

బహిష్టు స్థితిలో కలయిక నిషిద్ధం

ఈ నిషేధాజ్ఞ దివ్యఖుర్‌ఆన్‌లో స్పష్టంగా ఇలా ఉంది: "బహిష్టు (రుతుస్రావం)కు సంబంధించిన ఆదేశాలేమిటని వారు నిన్ను అడుగు తున్నారు. వారికిలా చెప్పు 'అదొక అపరిశుద్ధావస్థ' కాబట్టి రుతుకాలంలో

భార్యలకు దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంతవరకు వారి వద్దకు పోకండి. వారు పరిశుద్ధులైన తర్వాత దైవం ఆదేశించిన విధంగా మీరు వారి వద్దకు పోవచ్చు. చెడుకు దూరంగా ఉండేవారిని, పరిశుద్ధతను అవలంబించే వారిని దేవుడు ప్రేమిస్తాడు. (బఖర - 222)

(ఎ) 'భార్యతో బహిష్టు కాలంలో సంభోగించేవారు, మరోమార్గం ద్వారా తమ కోరికను తీర్చుకునేవారు, జ్యోతిష్కుల వద్దకెళ్ళి వారు చెప్పేది నిజమని నమ్మేవారు ముహమ్మద్ (స)పై అవతరించినదాన్ని తిరస్కరించిన వారవుతారు.' (అబూదావూద్, తిర్మిజి, ఇబ్నెమాజ)

(బి) **అనస్ బిన్ మాలిక్ (రజి) ఉల్లేఖనం ప్రకారం** : 'బహిష్టు అయిన స్త్రీలను యూదులు ఇంట్లో ఉండనిచ్చేవారు కాదు. వారితో కలిసి అన్న పానీయాలు సేవించడం, కలిసి ఉండడం చేసేవారుకాదు. వారిని దూరంగా ఉంచడం యూదుల ఆచారం. ఈ విషయమై దైవప్రవక్తను ప్రశ్నించినప్పుడు పైన ఉదాహరించిన బఖర సూరాలోని సూక్తి అవతరించింది. దీనిపై దైవప్రవక్త (సం) ఇలా సెలవిచ్చారు.

"ఇంట్లో ఆమెతో కలసి ఉండండి. ఒక్క సంభోగం తప్ప మిగతా పనులన్నీ సమ్మతమే." (ముస్లిం, అబూదావూద్)

బహిష్టు స్థితిలో భార్యతో కలిసి భోంచేయడం, ఇద్దరూ ఒకే పడకపై పడుకోవడం, ఆమెను తాకడం అన్నీ ధర్మసమ్మతమే, ఒక్క సంభోగం తప్ప.

బహిష్టు స్థితిలో సంభోగం జరిపితే పాపపరిహారం

"ఒకవేళ ఎవరైనా తీవ్రమైన కోరికతో వివశుడయి ఈ పనికి ఒడిగట్టితే అతడు ఒకటి లేక అర దీనారు దానంచెయ్యాలి." (అస్‌హాబుస్సునన్, తిబ్రానీ)

ముగ్గురు ఇమాములు ఇమాం అబూహనీఫా (రహ్మ), ఇమాం మాలిక్ (రహ్మ), ఇమాం షాఫయీ (రహ్మ)ల ప్రకారం కఫ్ఫారా చెల్లించడం వాజిబ్ (తప్పనిసరి)కాదు. ఇస్తెగ్‌ఫార్ (దైవాన్ని క్షమాపణ కోరుకోవడం) మాత్రం వాజిబ్

(తప్పనిసరి). ఇమాం అహ్మద్ (రహ్మ) ప్రకారం పరిహారం (కఫ్ఫారా) చెల్లించాలి. ఒక దీనారు కాకపోయినా కనీసం సగమైనా చెల్లించాలి.

రుతుస్రావం ఆగిన తర్వాత కలయిక ఎప్పుడు సమ్మతం?

'రుతుస్రావం ఆగిపోయిన తర్వాత, స్త్రీ తన మర్మాంగాన్ని శుభ్ర పరుచుకున్న తరువాత లేక ఉజూ చేసిన తరువాత, లేక గుసుల్ చేసిన తరువాత సంభోగం ధర్మసమ్మతమవుతుంది. ఖుర్ఆన్‌లో 'తహారత్' అనే పదం వాడబడింది. ఈ పదం ఈ మూడు స్థితులకూ వర్తిస్తుంది.'

ఈ విషయంలో ఫిఖ్హావేత్తలలో అభిప్రాయ బేధముంది. నాసిరుద్దీన్ అల్‌బాని ఇబ్నె హజం దృక్పథానికి ప్రాధాన్యతనిచ్చారు. ఇతర ఫిఖ్హావేత్తలయిన షాఫయీ, మాలిక్, అహ్మద్ (రహ్మలై)ల అభిప్రాయం ప్రకారం స్త్రీ గుసుల్ (స్నానం) చేయనంతవరకు లేక ఏదైనా కారణంవల్ల గుసుల్ చేయలేనప్పుడు తయమ్ముమ్ అయినా చేయనంతవరకు సంభోగం ధర్మసమ్మతం కాదు. ఇమాం అబూహనీఫా (రహ్మలై) ప్రకారం రుతుకాలం కనిష్ఠంగా మూడు రోజులు, గరిష్ఠంగా పది రోజులు ఉంటుంది. పది రోజులకు ముందే రుతుస్రావం ఆగిపోయి గుసుల్ చేసిన తర్వాత లేక ఒక ఫర్జ్ నమాజ్ సమయం గడిచిన తరువాత కలయిక ధర్మసమ్మతమే. ఒకవేళ పది రోజుల తరువాతనే రుతుస్రావం ఆగినట్లయితే గుసుల్ (స్నానం) చేయడానికి ముందే సంభోగం ధర్మసమ్మతమవుతుంది. అయితే, గుసుల్ చేశాక కలవడమే మంచిది.

రెండు కలయికల మధ్య గుసుల్ లేక ఉజూ

దైవప్రవక్త (సం) రెండు కలయికల మధ్య గుసుల్ చేసేవారు.

అబూరాఫె (రజి) కథనం: "ఒక రోజు దైవప్రవక్త (సం) తన భార్యల ఇండ్లకు వెళ్ళారు. ప్రతి భార్య దగ్గరా గుసుల్ చేశారు." ఆ తరువాత అబూరాఫె ఇలా అంటున్నారు: "నేను 'దైవప్రవక్తా! మీరు ప్రతిచోటా విడివిడిగా అన్ని సార్లు

ఎందుకు స్నానం చేశారు? ఒక్కసారి చేస్తే సరిపోదా?' అని అడిగాను. దానికి ఆయన 'నేను చేసిన పని ఎలాంటిదయినా అది ఎంతో శ్రేష్ఠమైనది, పరిశుద్ధ మైనది' అని అన్నారు." (అబూదావూద్, నసాయి)

దీన్నిబట్టి పగటి సమయంలోగాని, రాత్రి సమయంలోగాని భార్యను రెండుసార్లు కలసుకోదలచినప్పుడు ప్రతి కలియిక తరువాత స్నానం చేయడం మంచిదని తెలుస్తోంది. స్నానం చేయలేకపోతే రెండు కలియికల మధ్య ఉజూ చేయాలని దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు ఇలా ఉపదేశించారు:

"మీలో ఎవరైనా తన భార్యతో సంభోగించిన తరువాత మళ్ళీ అలా చేయదలిస్తే ఈ రెండు కలియికల మధ్య ఉజూ చేయాలి."

(ముస్లిం, అబూదావూద్, అహ్మద్)

భార్యా భర్తలు ఒకేచోట స్నానమాచరించడం

ఈనాడు ముస్లింలలో సిగ్గు బిడియాల అర్థాలే మారిపోయాయి. భార్యాభర్తలు ఒకేచోట ఒకే సమయంలో కలసి స్నానం చేయడం సిగ్గుచేటని భావిస్తున్నారు. కాని ప్రవక్త (స) మాత్రం దీన్ని నిస్సిగ్గు చర్యగా భావించలేదు.

హజ్రత్ ఆయిషా (రజి) ఇలా చెబుతున్నారు: "నేను, దైవప్రవక్త (సం) ఇద్దరం కలసి ఒకే బానలోని నీళ్ళతో స్నానం చేసేవాళ్ళము. ఆయన గబగబా నీళ్ళు పోసుకుంటుంటే 'నా కోసం కూడా కొంచెం నీళ్ళుంచండి' అనేదాన్ని నేను. అప్పుడాయన నా కోసం కూడా నీళ్ళుంచేవారు." (బుఖారి, ముస్లిం)

సంభోగ స్థితిలో, పడుకునే ముందు ఉజూ

సంభోగం తర్వాత నిద్రపోయే ముందు ఉజూ చేసుకోవడం మంచిది. దైవప్రవక్త (సం) ఒక్కోసారి ఉజూ చేసుకొని, మరొక్కోసారి ఉజూ చేయకుండానే పడుకునేవారు.

హజ్రత్ ఆయిషా (రజి) ఇలా తెలియజేస్తున్నారు:

"దైవప్రవక్త సంభోగ స్థితిలో నిద్రపోదలచుకున్నప్పుడు శరీరం ముందు భాగాన్ని (అంటే మర్మాంగాన్ని) కడుక్కొని నమాజు కోసం చేసినట్లు ఉజూ చేసి పడుకునేవారు." (డిటో)

'సంభోగ స్థితిలో ఆయన (సం) ఉజూ చేయకుండా పడుకుంటే, మెలుకువరాగానే గుసుల్ చేసేవారు' (అబూదావూద్, తిర్మిజి, ఇబ్నెమాజ)

ఒకసారి హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) దైవప్రవక్త (సం)ను 'దైవప్రవక్తా! మాలో ఎవరైనా సంభోగ స్థితిలో అలాగే పడుకోవచ్చా?' అని అడిగారు. అప్పుడాయన 'ఆఁ...ఉజూచేసి పడుకోవచ్చు' అని చెప్పారు. మరో ఉల్లేఖనంలో 'ఇష్టమైతే ఉజూ చేసి పడుకోవచ్చు' అని ఉంది.

(అబూదావూద్, ముస్లిం)

హజ్రత్ ఆయిషా ఉల్లేఖించిన మరో కథనం ప్రకారం: "సాధారణంగా దైవప్రవక్త సంభోగ స్థితిలో పడుకోబోయే ముందు గుసుల్ చేయలేకపోతే ఉజూ చేసి పడుకునే వారు."

అబ్దుల్లా బిన్ ఖైస్ ఇలా అంటున్నారు: "నేను హజ్రత్ ఆయిషా (రజి)తో మాట్లాడుతూ 'సంభోగ స్థితిలో దైవప్రవక్త ఆచరణ ఎలా ఉండేది? పడుకునే ముందు ఆయన గుసుల్ చేసేవారా లేక గుసుల్‌కు ముందే పడుకొనేవారా?' అని అడిగాను. దానికి ఆమె 'కొన్నిసార్లు గుసుల్ చేసి పడుకొనేవారు, కొన్నిసార్లు ఉజూ మాత్రమే చేసి పడుకొనేవారు' అని సమాధానమిచ్చారు. నేనీ మాట విని 'అల్ హమ్దులిల్లాహ్... ఈ విషయంలో వెసులుబాటు ఉంది' అన్నాను"

(ముస్లిం, అహ్మద్)

అప్పుడప్పుడు ఉజూకు బదులు తయమ్ముమ్ చేసుకోవడం కూడా ధర్మసమ్మతమే. హజ్రత్ ఆయిషా (రజి) ప్రకారం 'దైవప్రవక్త (స) కలయిక తర్వాత పడుకొనే ముందు ఉజూగాని, తయమ్ముమ్‌గాని చేసేవారు'. (బైహఖీ)

సంభోగం-పుణ్యకార్యం

ఒక విశ్వాసి దైవవిధేయతా మార్గంలో జీవితం గడుపుతూ, షరిఅత్ హద్దులలో ఉండి ఏ పని చేసినా- తినడం, త్రాగడం, పడుకోవడం చివరికి భార్యతో సంగమించినా సత్కార్యంగానే పరిగణించబడుతుంది. ఒక హదీసులో ఇలా ఉంది:

"మీరు మీ భార్యలను కలసుకుంటారు కదా! అది కూడా పుణ్య కార్యమే" అన్నారు దైవప్రవక్త (సం), అనుచరులు ఈమాట విని 'దైవప్రవక్తా! మేము వారి దగ్గర మా కోర్కెను మాత్రమే తీర్చుకుంటున్నాం! ఇది పుణ్య కార్యం ఎలా అవుతుంది?' అని అడిగారు.

అప్పుడు దైవప్రవక్త (సం) 'మీరు మీ కోర్కెను అధర్మమార్గంలో తీర్చుకుంటే అది పాపం కాదా? అని ప్రశ్నించారు.' అనుచరులు 'అది పాపమే దైవప్రవక్తా!' అన్నారు. 'అదేవిధంగా మీరు ధర్మమార్గంలో మీ కోర్కెను తీర్చుకుంటే దానికి తప్పకుండా పుణ్యం లభిస్తుంది'అన్నారు దైవప్రవక్త."

(ముస్లిం, అహ్మద్, నిసాయి)

శోభనం జరిగిన తెల్లవారి ఏం చేయాలి?

తొలిరేయి గడచిన తరువాత ఉదయం వేళ వరుడు పెళ్ళికొచ్చి ఇంట్లో ఉన్న బంధువులకు సలాం చేయాలి. బంధువులు కూడా ప్రతి సలాం చేసి అతడి కోసం దుఆ చేయాలి. హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించారు:

"దైవప్రవక్త (సం) హజ్రత్ జైనబ్ (రజి)తో తొలిరేయి గడిపిన తర్వాత మరునాడు ఉదయం అనుచరులకు మాంసం, రొట్టెలతో వలీమావిందు చేశారు. ఆ తర్వాత మిగతా భార్యల వద్దకెళ్ళి వారికి సలాం చేశారు, వారి కోసం దుఆ చేశారు. బదులుగా వారు కూడా ఆయనకు సలాం చేసి దుఆ చేశారు. దైవప్రవక్త తన భార్యలతో తొలిరేయి గడిపిన తరువాత తెల్లవారి ఈ విధానాన్నే ఆచరించేవారు." (నిసాయి)

భార్యాభర్తల శృంగార విషయాలు ఇతరుల ముందు వెల్లడించరాదు

భార్యా భర్తల్లో ఎవరైనా సరే తమ శృంగార విషయాలను బయటికి వెల్లడించడం నిషిద్ధం. ఇది సరాసరి నిర్లజ్జ, అజ్ఞానంతో కూడుకున్న పద్ధతి. ఈ విషయంలో రెండు హదీసులు ఉన్నాయి.

(అ) దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు. "భార్యతో శృంగారం జరిపి, ఆ రహస్య విషయాలను ఇతరుల ముందు వెల్లడించేవాడు ప్రళయ దినాన దేవుని దృష్టిలో పరమ నీచుడయి ఉంటాడు."

(ముస్లిం, అహ్మద్, బహీఖీ)

(ఆ) అస్మా బిన్త్ యజీద్ ఇలా అంటున్నారు. "ఒకసారి నేను దైవప్రవక్త సన్నిధిలో ఉన్నప్పుడు అక్కడ మరికొందరు స్త్రీలు, పురుషులు కూడా ఉన్నారు. అప్పుడు దైవప్రవక్త 'భార్యతో శృంగారం జరిపి ఆ విషయాన్ని ఇతర పురుషుల ముందు వెల్లడించే పురుషుణ్ణిగాని, లేక భర్తతో కలిసిన వైనాన్ని ఇతర స్త్రీల ముందు వెల్లడించే స్త్రీనిగాని మీరు చూశారా?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్న విని అక్కడి వారంతా మౌనం వహించారు. అప్పుడు నేను 'దైవప్రవక్తా! దైవసాక్షిగా చెబుతున్నాను, స్త్రీలూ, పురుషులూ ఇలా చేస్తారు' అన్నాను. అప్పుడాయన ఇలా చేయకండి. ఇది బహిరంగంగా ప్రజలు చూస్తుండగా శృంగారం జరిపిన దానితో సమానం' అని అన్నారు.

(అహ్మద్, అబూదావూద్, బహీఖీ)

వధూవరులకు ఆశీర్వాదం

మనం ఎవరి వివాహంలోనైనా పాల్గొంటే లేక ఎవరైనా వివాహం జరిగిందని చెబితే వారి శుభశ్రేయాలను కాంక్షిస్తూ ప్రార్థన చేయాలి.

(అ) హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (రజి) తన వివాహం జరిగిందని దైవ ప్రవక్తకు తెలిపినప్పుడు ఆయన 'దేవుడు మీకు మేలు, శుభం చేకూర్చు గాక!' అని ఆశీర్వదించారు. (బుఖారి, ముస్లిం)

(ఆ) హజ్రత్ అలి (రజి) ఫాతిమా (రఅన్‌హా)ల వివాహం జరిగినప్పుడు, దైవప్రవక్త (సం) ఆ రాత్రి అలీ ఇంటికెళ్ళి నీళ్ళు తెప్పించి ఉజూ చేశారు. తరువాత ఉజూ నీటిని అలీ (రజి)పై చిలకరించి, ఈ దుఆ పఠించారు:- **'అల్లాహుమ్మ బారక్ ఫీహిమా వ బారక్ లహుమా ఫీబినాయిహిమా'** (ఓ అల్లా! వీరిరువురి సంబంధాల్లో శుభాన్ని ప్రసాదించు. వీరి తొలి రేయిని వీరికోసం శుభకరమైనదిగా చేయి.)
(ఇబ్నెసాద్, తిబ్రానీ, ఇబ్నె అసాకర్)

(ఇ) హజ్రత్ ఆయిషా (రజి) తన తొలిరేయి సంగతి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: 'మా అమ్మ నన్నో గదిలోకి తీసుకెళ్ళింది. అక్కడ కొంతమంది అన్సార్ మహిళలు కూడా ఉన్నారు. వారు నన్ను చూసి **'అలల్ ఖైరువల్ బరకత వ అలా ఖైరతాయిర్'** (సౌభాగ్యం, శుభాలు కలుగు గాక!)అన్నారు. (బుఖారి, ముస్లిం)

(ఈ) హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖనం: "ఎవరైనా వివాహం చేసుకుంటే దైవప్రవక్త (సం) వారికోసం ఇలా ప్రార్థించేవారు.' **"బార కల్లాహు లక వ బారకల్లాహు అలైక వజమ్మఅ బైనకుమా అలా ఖైర్"**
(అబూదావూద్, తిర్మిజి, ఇబ్నెమాజ, అహ్మద్)

వలీమా (విందు) తప్పనిసరి

తొలిరాత్రి గడిచిన తరువాత వలీమా తప్పనిసరి. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి)కు దైవప్రవక్త (సల్లం) వలీమా చేయమని ఆదేశించారు.

(అ) హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించారు:

"అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళారు. అప్పుడు దైవప్రవక్త (సం) ఆయనకు, సాద్ బిన్ రబీ అన్సారీ (రజి)ల

మధ్య సోదర సంబంధాన్ని ఏర్పరిచారు. తరువాత సాద్ ఆయన్ని తన వెంట ఇంటికి తీసుకెళ్ళారు. ఇద్దరూ కలసి భోజనం చేశారు. తరువాత 'సోదరా అబ్దుర్రహ్మాన్! అన్సారుల్లో నాకన్నా ధనవంతులెవరూ లేరు. కనుక నా సంపదను అంచనావేసి అందులో సగం నువ్వు తీసుకో' అన్నారు సాద్ (రజి)."

మరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "రండి! మా తోటకెళ్ళి దాన్ని చెరిసగం పంచుకుందాం. మీరు నా ధార్మిక సోదరులు, మీకు భార్యలేదు. అయితే నాకు ఇద్దరు భార్యలున్నారు. వారిలో మీకు ఎవరు నచ్చారో చెబితే నేనామెకు విడాకులిస్తాను. ఇద్దత్ గడువు ముగిసిన తరువాత మీరామెను వివాహమాడవచ్చు' అన్నారు. కాని అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఈమాట విని 'లేదు, లేదు, దైవసాక్షి! నేనలా చేయలేను. దేవుడు మీ కుటుంబంలో, మీ దాంపత్యంలో శుభశ్రేయాలు కలిగించుగాక! నాకు బజారుకు పోయే దారి చూపండి చాలు' అన్నారు.

ఆవిధంగా ఆయన నేరుగా బజారుకెళ్ళి కొన్ని సరుకులు కొన్నారు, వాటిని అమ్మగా కొంతలాభం వచ్చింది. అలా ఆయన వ్యాపారం రోజురోజుకు వృద్ధి చెందుతూ పోయింది. చివరికి ఒకరోజు ఆయన కాంతిమంతమైన ముఖ వర్చస్సుతో, దుస్తుల్లో సుగంధ ద్రవ్యాల ఘుమఘుమలతో దైవప్రవక్త (సం) సన్నిధికి వచ్చారు. దైవప్రవక్త (సం) అది గమనించి 'ఏమిటి విశేషం?' అని అడిగారు. దానికి అబ్దుర్రహ్మాన్ (రజి) సమాధానమిస్తూ 'దైవప్రవక్తా(సం)! నేనొక అన్సార్ స్త్రీని పెళ్ళి చేసుకున్నాను' అని అన్నారు. 'అయితే మహర్ ఎంత చ్చావు?' అని అడిగారు దైవప్రవక్త (సం). 'ఒక ఖర్జూర గింజెత్తు బంగారం ఇచ్చాను' అన్నారాయన. అప్పుడు దైవప్రవక్త (సం) 'దేవుడు నీకు మేలు చేయు గాక! సరే, ఒక మేకయినా సరే వలీమా (విందు) కూడా చెయ్యి' అని చెప్పారు.

అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇలా అంటూన్నారు. 'తరువాత నేను ఏ రాయిని పట్టుకున్నా దానికింద వెండో, బంగారమో దొరుకుతుందని

ఆశించేటంతటి పరిస్థితికి చేరాను. (ఇది వ్యాపారంలోని అపార శుభాల ప్రత్యేకత)."

హజ్రత్ అనస్ (రజి) ఇలా అంటున్నారు: 'అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) మరణం తరువాత ఆయన భార్యలలో ఒక్కొక్కరికి ఆయన వారసత్వపు ఆస్తి నుండి లక్ష లక్ష దీనార్లు చొప్పున లభించాయి. (ఈ హదీసు సిహాసత్త గ్రంథాల లోనే కాకుండా ఇతర హదీసు గ్రంథాల్లో కూడా ఉంది.)

(ఆ) బరీదా బిన్ హసీబ్ ఉల్లేఖనం: "హజ్రత్ అలీ (రజి), హజ్రత్ ఫాతిమా(రజి)ను వివాహమాడదలచి ఆ సంగతి తెలిపినప్పుడు 'ప్రతి వివాహానికీ ఒక వలీమా అవసరం' అన్నారు దైవప్రవక్త (సం)"

(అహ్మద్, తహావి, తిబ్రానీ)

ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "హజ్రత్ అలీ (రజి) వివాహం జరిగినప్పుడు కొందరు అన్సార్ ముస్లింలు ఆయన వలీమా కోసం ఒక పొట్టేలు, కొన్ని శేర్ల మొక్కజొన్నలు సమకూర్చిపెట్టారు."

అత్యధిక మంది ధర్మవేత్తల, ఇమాముల అభిప్రాయం ప్రకారం వలీమా ప్రవక్త సంప్రదాయం (సున్నత్). మరికొందరి అభిప్రాయం ప్రకారం ఇది వాజిబ్ (తప్పనిసరి విధి). షేక్ నాసిరుద్దీన్ అల్ బాని 'వాజిబ్' అనే అభిప్రాయానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు.

వలీమా విందులో మాంసం, రొట్టెలు తప్పనిసరా?

దైవప్రవక్త (సం) కాలంలో ముస్లింలు అంతగా ధనవంతులు కారు. ఆ కాలంలో మాంసం, రొట్టెలు చాలా ఖరీదైన విందుగా భావించ బడేది. అందువల్ల ఇక్కడ 'వలీమా సున్నత్' అంటే దాన్నొక సంప్రదాయంగా మాత్రమే భావించి నెరవేర్చాలన్న మాట.

భారతీయ ముస్లింసమాజంలో వలీమావిందులు చాలా అట్టహాసంగా, బ్రహ్మాండంగా, ఖరీదైనవిగా చేయాలనే ఆనవాయితీ పడిపోయింది. దీని

ఫలితంగా చాలా మంది పలావులు, ఖుర్మాలు, మాంసం-రొట్టెలు, స్వీట్లు తదితర ఖరీదైన వంటకాలు భరించకలేక వలీమాలు చేయడమే మానుకుంటున్నారు. ఇంతకంటే తక్కువ స్థాయిలో వలీమా చేయడాన్ని నామోషీగా భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్ని, ఆలోచనా ధోరణులను మార్చాల్సిన అవసరం ఉంది. టీ బిస్కట్‌లతో కూడా వలీమా చేయవచ్చు. టీ బిస్కట్‌లతో వలీమా చేస్తే వలీమా 'సున్నత్'లో ఎలాంటి లోపం రాదు. దైవప్రవక్త (సం) కూడా ఒక్క జైనబ్ బిన్త్ జహష్‌ను పెళ్ళాడినప్పుడు మాత్రమే మాంసం, రొట్టెలతో వలీమా విందు ఇచ్చారు తప్ప, మిగతా భార్యలను వివాహమాడినప్పుడు మామూలు వలీమానే చేశారు. ఒక వలీమాలోనైతే అర'సా'ఎత్తు గోధుమ రొట్టెలతోనే సరిపుచ్చారు.

(అ) హజ్రత్ అనస్ (రజి) ఇలా తెలియజేస్తున్నారు:

"దైవప్రవక్త (సల్లం) హజ్రత్ జైనబ్ (రజి)ను వివాహమాడినప్పుడు తప్ప మరే వలీమాలోనూ అంతటి విలాసవంతమైన విందును నేను చూడలేదు. ఆ వలీమాలో ఆయన ఒక మేకను కోసి సహచరులకు మాంసం, రొట్టెలతో విందు ఇచ్చారు." (బుఖారి, ముస్లిం)

(ఆ) మరో ఉల్లేఖనంలో హజ్రత్ అనస్ (రజి) ఇలా అన్నారు:

"దైవప్రవక్త (సం) ఖైబర్, మదీనాల మధ్య ఒకచోట హజ్రత్ సఫియా (రజి)తో తొలిరాత్రి గడిపిన తరువాత ఉదయం అనుచరులను పిలిచి 'తోలు చాపలు పరిచి మీ దగ్గర అవసరానికి మించిఉన్న ఆహార పదార్థాలు తీసు కొచ్చి దానిపై వడ్డించండ'ని అన్నారు. అప్పుడు అనుచరులు ఖర్జూరాలు, జున్ను, నెయ్యి తదితర పదార్థాలు తెచ్చి పెట్టారు. వాటితోనే సలిపిండి చేసి సంతృప్తిగా తిన్నారు." (బుజా)

(ఇ) సఫియా బిన్త్ షైబా (రజి) ఇలా అంటున్నారు :

"దైవప్రవక్త (సం) ఒక స్త్రీని వివాహమాడినప్పుడైతే అర 'సా' గోధుమ పిండితోనే వలీమా చేశారు." (మిష్కాత్, బుఖారి)

వలీమావిందులో ఇతరుల సహాయం

దైవప్రవక్త ముహమ్మద్ (సం) నిర్మించిన సమాజంలో ముస్లింలు పరస్పరం సహకరించుకునేవారు. ఒకరికొకరు తోడునీడగా నిలిచేవారు. ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలుపంచుకునేవారు. పరస్పర సహాయ సహకారాలు అందజేసుకునేవారు. ఏ ముస్లిమూ మరో ముస్లిం నుండి సహాయం స్వీకరించి తనను తాను తక్కువగా భావించేవాడు కాదు. ఆత్మన్యూనతకు గురయ్యేవాడు కాదు. ఇలాంటి ఉదాహరణలు కూడా చాలా ఉన్నాయి. హజ్రత్ సఫియా (రజి)ను వివాహమాడిన తరువాత దైవప్రవక్త (సం) ఇచ్చిన వలీమా విందు అనుచరుల సహకారంతో ఇచ్చిందే. అదేవిధంగా హజ్రత్ అలీ (రజి) హజ్రత్ ఫాతిమా (రజి)ను వివాహమాడిన తరువాత ఇచ్చిన వలీమా విందులో అన్సార్ తెగవాళ్ళు సహాయసహకారాలు అందజేశారు.

దీని బట్టి పేదముస్లింలు వివాహం తరువాత వలిమావిందు ఇవ్వలేని పక్షంలో ధనిక ముస్లింలు ముందుకొచ్చి వారి వలీమా ఏర్పాటుకు సహాయ సహకారాలు అందజేయాలని తెలుస్తోంది. స్వచ్ఛందంగా, సంతోషంగా ఎవరైనా ఇలాంటి సహాయ ం అందజేయడానికి ముందుకొస్తే పేదముస్లింలు ఆ సహాయాన్ని స్వీకరించి వలీమా సంప్రదాయాన్ని నెరవేర్చాలి. సహాయం సామగ్రి ద్వారానే చేయాలనేం లేదు, డబ్బు రూపంగా కూడా చేయవచ్చు.

వలీమా విందుకు ధనవంతులను మాత్రమే పిలవడం ధర్మసమ్మతంకాదు

వలీమా విందుకు సంపన్నులను, కడుపునిండిన వాళ్ళను మాత్రమే పిలిచి, పేదవాళ్ళను, ఆగత్యపరులను విస్మరించడం, వారిని పట్టించుకోక పోవడం ధర్మసమ్మతం కాదు.

హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సం) ఇలా సెలవిచ్చారు:

"ధనవంతులను పిలిచి పేదలను విస్మరించిన వలీమా విందు పరమ నీచమైన విందు." (మిషాత్-బుఖారి, ముస్లిం)

విందుఆహ్వానాన్ని మన్నించడం తప్పనిసరి (వాజిబ్)

ఒక విశ్వాసి మరో విశ్వాసిని ఎలాంటి విందు భోజనానికి పిలిచినా తప్పకుండా వెళ్ళాలి. ఈ విషయంలో అనేక హదీసులున్నాయి.

(అ) ★ ఖైదీలను విడిపించి వారికి సహాయం చేయండి. (బుఖారి)

★ భోజన ఆహ్వానాన్ని స్వీకరించండి. (బుఖారి)

★ రోగిని పరామర్శించండి. (బుఖారి)

(ఆ) ★ 'మిమ్మల్ని ఎవరైనా వలీమావిందుకు పిలిస్తే తప్పకుండా వెళ్ళాలి.' (బుఖారి, ముస్లిం)

(ఇ) ★ "విందు ఆహ్వానాన్ని తిరస్కరించినవారు దేవుడ్ని, దైవప్రవక్తను తిరస్కరించినవారితో సమానమవుతారు." (డిటో)

ఉపవాస స్థితిలో కూడా విందు ఆహ్వానాన్ని స్వీకరించాలి. దైవప్రవక్త (సం) ఇలా సెలవిచ్చారు:

మిమ్మల్ని ఎవరైనా భోజనానికి పిలిస్తే మీరా పిలుపును స్వీకరించాలి. అప్పుడు మీరు ఉపవాస స్థితిలో లేకపోతే పిలిచిన వెంటనే వెళ్ళాలి. ఉపవాసం పాటిస్తుంటే భోజనానికి పిలిచినవారి కోసం దుఆ చేయాలి."

(ముస్లిం, నసాయి, బహీఖీ)

ఒకవేళ మనం నఫిల్ రోజా పాటిస్తున్నట్లయితే, భోజనానికి పిలిచిన వారు బలవంతం చేసిన పక్షంలో రోజా విరమణ చేయవచ్చు. ఒక హదీసులో ఇలా ఉంది: "మిమ్మల్ని ఎవరైనా భోజనానికి పిలిస్తే, వారి పిలుపును మన్నించి వెళ్ళాలి. అక్కడికెళ్ళిన తర్వాత ఇష్టమైతే భోజనం చేయవచ్చు, లేకపోతే లేదు."

(ముస్లిం, అహ్మద్)

అల్‌బాని గారు ఇలా రాశారు : "నఫిల్ రోజా పాటిస్తున్నప్పుడు ఎవరైనా ఆతిథ్యమిచ్చి భోజనం చేయాల్సిందేనని పట్టుబడ్తే, భోజనం చేయకపోతే అతను బాధపడతాడని భావించినప్పుడు, నఫిల్ రోజా విరమించి అతని వద్ద

భోజనం చేయడం మంచిది. 'ఫతావా ఇబ్నె తైమియా'లో కూడా ఇలాగే రాసి ఉంది. అంటే నఫిల్‌రోజా భంగపరిచే అనుమతి హదీసుల్లో ఉంది.

దైవప్రవక్త (సం) ఇలా ఉపదేశించారు: "నఫిల్‌రోజా (ఉపవాసం) పాటించేవాడు తన మనోవాంఛలకు తానే నాయకుడు. (అమిర్, హాకిమ్) రోజా పాటించడానికైనా, విరమించడానికైనా అతడికి అధికారం ఉంది."

(ముస్లిం, అహ్మద్)

'నఫిల్ రోజా భంగపరిస్తే ఖజా తప్పనిసరా, కాదా అనే విషయంలో ధర్మవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. ఎందుకంటే, కొన్ని హదీసుల్లో, రోజాను భంగపరిచివారు ఇష్టమైతే ఖజా పాటించవచ్చని ఉంది. మరికొన్ని హదీసుల్లో దైవప్రవక్త (సం) ఖజా పాటించమని ఆదేశించారని ఉంది. షేక్ అల్‌బానీ ఖజా వాజిబ్ కాదు అని అభిప్రాయపడ్డారు. హనఫీ ధర్మవేత్తలు మాత్రం నఫిల్ రోజా భంగపరిస్తే ఖజా చేయడం వాజిబ్ (తప్పనిసరి) అంటారు.

దుష్కార్యాలు జరిగే విందుల్లో పాల్గొనడం ధర్మసమ్మతంకాదు

వలీమా విందైనా లేక మరే విందైనా, అక్కడ ఏవైనా తప్పుడు పనులు జరుగుతుంటే అలాంటి విందులో పాల్గొనడం ధర్మసమ్మతం కాదు. ఒకవేళ ఎవరైనా ఆ తప్పుడు పనులను నిరోధించే సంకల్పంతో వెళితే వెళ్ళవచ్చు. వెళ్ళిన పని నెరవేరకపోతే తిరిగి వచ్చేయాలి, విందులో పాల్గొనరాదు.

హజ్రత్ ఉమర్ (రజి) కథనం ప్రకారం: దైవప్రవక్త ముహమ్మద్ (సం) ఇలా ఉపదేశించారు: "దేవుడ్ని, పరలోకాన్ని విశ్వసించినవారు సారాయితో విందు జరుగుతున్నప్పుడు ఆ విందు దరిదాపులక్కూడా పోకూడదు'

(అహ్మద్, తిర్మిజి)

పూర్వం సచ్ఛీలురు, నీతిమంతులయిన వారెవరూ ఇలాంటి చెడ్డ పనులు జరిగే విందుల్లో పాల్గొనేవారు కాదు.

"హజ్రత్ ఉమర్ (రజి) సిరియా వెళ్ళిన సందర్భంలో ఒక క్రైస్తవ నాయకుడు తమ ప్రార్థనా మందిరంలో హజ్రత్ ఉమర్ గౌరవార్థం విందు ఏర్పాటు చేశాడు. హజ్రత్ ఉమర్‌ను, ఆయన సహచరులను ఆ విందుకు ఆహ్వానించాడు. కాని హజ్రత్ ఉమర్ (రజి) 'మేము మీ విందుకు రావడానికి అభ్యంతరం ఏమీ లేదుగాని, మీ మందిరాల్లో విగ్రహాలుంటాయని మేము రాలేకపోతున్నాం' అంటూ సున్నితంగా తిరస్కరించారు." (బహీఖీ)

అబూమస్‌ఊద్, ఉఖ్బా బిన్‌అమ్ర్‌ల కోసం ఒకతను విందు ఏర్పాటు చేసి పిలిచాడు. అప్పుడు వారు మీ ఇంట్లో ఏమైనా ప్రతిమలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.

దానికావ్యక్తి ఉన్నాయని సమాధాన మిచ్చాడు. ఈమాట విని వారిద్దరూ ఆ విందుకు రాలేమని చెప్పారు. అప్పుడా వ్యక్తి ప్రతిమలను తొలగించాడు. దాంతో వారు ఆ ఇంట్లోకి ప్రవేశించి విందు స్వీకరించారు. (డిటో)

"బాజా భజంత్రీలు, పాటలు, డ్యాన్సులు ఉండే వలీమా విందుల్లో మేము పాల్గొనము" అని ఇమాం ఔజాయీ (రహ్మతుల్లై) స్పష్టం చేశారు.
(అబుల్ హసన్ అల్ హరబీ)

ఆతిథ్యమిచ్చిన వారి కోసం ప్రార్థన

విందులో పాల్గొని, భోజనం చేసిన తరువాత ఆతిథ్యమిచ్చిన వారి శ్రేయస్సు కోసం దైవాన్ని ప్రార్థించాలి. హదీసుల్లో అలాంటి ప్రార్థనలు (దుఆలు) చాలా ఉన్నాయి. అందులో ఓ ప్రఖ్యాత హదీసు ఇలా ఉంది.

(అ) అబ్దుల్లా బిన్ బసర్: "నా తల్లిదండ్రులు దైవప్రవక్త (సం) కోసం విందు ఏర్పాటు చేసి పిలిచారు. దైవప్రవక్త (సం) వారి ఆహ్వానాన్ని స్వీకరించి భోజనం చేశారు. ఆ తరువాత ఇలా ప్రార్థించారు:

'అల్లాహుమ్మగ్ ఫిర్‌లహుం, వరహ్మహుం, వబారిక్ లహుం, ఫీమా రజక్‌తహుం." (ముస్లిం, అబూదావుద్, తిర్మిజి, నిసాయి)

(అర్థం: దేవా! వీరిని క్షమించు, కరుణించు, వీరికి నీవు ప్రసాదించిన ఉపాధిలో శుభం చేకూర్చు.)

(ఆ) మిఖ్‌దాద్ బిన్ అస్వద్ (రజి) ఉల్లేఖనం: ''ఒకసారి నేను, నా ఇద్దరు మిత్రులు కలసి దైవప్రవక్త (సం) వద్దకు వెళ్ళాము. మాకప్పుడు చాలా ఆకలి వేస్తోంది. మేము మా అవసరాన్ని ప్రజల ముందుంచాము. కాని ఎవరూ మాకు ఆతిథ్యమివ్వలేదు. తరువాత దైవప్రవక్తే మమ్మల్ని తమ ఇంటికి తీసుకు వెళ్ళారు. అప్పుడు వారి ఇంట్లో నాలుగు పాలిచ్చే మేకలున్నాయి. 'మిఖ్‌దాద్! ఈ మేకల పాలు నాలుగు భాగాలు చెయ్యి' అని నన్నాదేశించారు దైవప్రవక్త. నేనలాగే నాలుగు భాగాలు చేశాను. తరువాత మేము ముగ్గురం మా భాగాలు తాగేసి దైవప్రవక్త (సం) భాగం అలాగే ఉంచాము. ఇలా రోజూ జరుగుతుండేది. ఒకరోజు రాత్రి యాధృచికంగా దైవప్రవక్త (సం) ఇంటికి రావడంలో ఆలస్యం జరిగింది. 'అయితే ఈరోజు దైవప్రవక్త (సం) ఏ అన్సార్ సోదరుని ఇంట్లోనో భోజనం చేసిఉంటారు. అందుకే ఇంత సేపయినా రాలేదని' భావించి ఆ పాలు కూడా నేనే తాగేశాను. కాని పాలుతాగిన తరువాత 'ఒకవేళ దైవప్రవక్త (సం) అక్కడేమీ తినకుండా వస్తే.... ఇక్కడ కూడా ఏమీలేకపోతే....' అనే ఆలోచన వచ్చి తీవ్ర విచారంలో పడిపోయాను.

ఒక చిన్నదుప్పటి తలపై నుండి కప్పుకుంటే కాళ్ళవైపు సరిపోయేది కాదు, కాళ్ళపై కప్పుకుంటే తలవైపుకు సరిపోయేదికాదు. చివరికి మొత్తం శరీరం కప్పుకొని ముడుచుకొని పడుకున్నాను. అప్పటికీ నిద్ర రావడంలేదు. అవే ఆలోచనలు మనసును ముసురుకున్నాయి. దైవప్రవక్త (సం) ఏమీ తినకుండా వస్తే ఎలా? ఇలా ఆలోచిస్తూ ఉండగానే దైవప్రవక్త వచ్చేశారు. చిన్నగా సలాం చేశారు. ఆ సలాం శబ్దానికి మెలకువగా ఉన్నవాళ్ళయితేనే బదులు పలుకుతారు. నిద్రపోతున్నవారికి నిద్రాభంగం కలగకూడదని దైవప్రవక్త (సం) చిన్నగా సలాం చేశారు. తరువాత నేరుగా మస్జిద్‌లోకి ప్రవేశించి నమాజుచేశారు. నమాజు తరువాత తిరిగొచ్చి పాలపాత్ర చూశారు. అది ఖాళీగా ఉంది. అది చూసి దైవప్రవక్త ఇలా దుఆ చేశారు-

'అల్లాహుమ్మఅత్ ఇమ్ మన్‌అత్ అమనీ వస్‌ఖీ మన్ సఖానీ.'

(అర్థం: దేవా! నాకు తినిపించిన వాళ్ళకు నువ్వు తినిపించు. నాకు తాగించిన వాళ్ళకు నువ్వు తాగించు)

నేనీ ప్రార్థనను నా పాలిట మహాభాగ్యంగా భావించి, ముసుగు తన్నిన దుప్పటిని తీసిపారేసి కత్తిపట్టుకొని బయలుదేరాను. ఓ మంచి మేకను చూసి దైవప్రవక్త (సం) కోసం జిబహ్ చేద్దామని భావించాను. కాని ఏమేకను తడిమి చూసినా, దేని పొదుగు పట్టి చూసినా పాలతో నిండి ఉన్నాయి. నేను వెంటనే పాత్ర నిండా పాలు పితికి దైవప్రవక్తకు అందించాను. నిండుపాత్ర చూసిన దైవప్రవక్త (సం) 'మిఖ్దాద్! మీరీ రోజు పాలుతాగలేదా' అని ప్రశ్నించారు. 'దైవప్రవక్తా (సం)! మీరు పాలుసేవించండి అసలు విషయం తరువాత చెబుతాను' అని విన్న వించుకున్నాను.

దైవప్రవక్త (సం) తృప్తిగా పాలు తాగి మిగిలినవి నాకిచ్చారు. వాటిని మళ్ళీ నేను తాగేశాను. దైవప్రవక్త (సం) కడుపారా తాగడం చూసి నాకు నవ్వాగలేదు. నేను విరగబడి నవ్వాను. తరువాత విషయమంతా పూసగుచ్చి నట్టు చెప్పాను. అప్పుడు దైవప్రవక్త (సం) 'ఇదొక శుభం, సరాసరి ఆకాశం నుండి అవతరించింది. నాకీ విషయం ముందే ఎందుకు చెప్పలేదు. ఆ ఇద్దరినీ కూడా మేల్కొలిపి వారికీ తాగించే వాణ్ణిగదా!' అన్నారు.

'మిమ్మల్ని సత్యంతో పంపిన శక్తిస్వరూపుని సాక్షి! నాకూ, మీకూ శుభం లభించిన తరువాత ఇక నేను తప్పుచేశాననే విచారమే లేదు నాకు."

(ముస్లిం, అహ్మద్, తిర్మిజీ, ఇబ్నెమాజ)

మహాప్రవక్త (సం) చేసిన ఈ దుఆ ఆతిథ్యమిచ్చే ప్రతి ఒక్కరి కోసం చేయడం మంచిది.

(ఇ) హజ్రత్ అనస్ (రజి) కథనం: "దైవప్రవక్త (సం) అన్సార్‌లను కలుసుకోవడానికి వారి వీధికి వెళ్ళినప్పుడు అన్సార్‌ల పిల్లలు ఆయన చుట్టూ

మూగేవారు. అప్పుడు దైవప్రవక్త (సం) ఆ పిల్లలకు సలాం చేసి వారి తల నిమిరి వారి కోసం దుఆ చేసేవారు. ఒకరోజు దైవప్రవక్త (సం) సాద్ బిన్ ఉబాదా ఇంటికెళ్ళి అనుమతి కోసం బయటే నిలబడి అస్సలాము అలైకుం వరహ్మాతుల్లా అన్నారు. సాద్ దైవప్రవక్త (సం)కు వినబడకుండా వఅలైకు ముస్సలాం వరహ్మాతుల్లా.. అన్నారు. కాని అది దైవప్రవక్త (సం)కు వినిపించక పోవడంతో ఆయన మూడుసార్లు సలాం చేశారు. సాద్ ప్రతి సలాముకు జవాబు పలుకుతూనే ఉన్నారు కాని అది దైవప్రవక్తకు వినిపించడంలేదు. దైవప్రవక్త (సం) ఎవరి ఇంటికెళ్ళినా మూడుసార్లు సలాం చేసేవారు. సలాముకు జవాబుతోపాటు అనుమతి లభిస్తేనే ఆ ఇంట్లో కెళ్ళేవారు. లేకపోతే వెనుదిరిగి వెళ్ళిపోయేవారు. ఇదీ ఆయన పద్ధతి. అందుకే దైవప్రవక్త (సం) వెనుదిరిగి వెళ్ళబోయారు.

అప్పుడు సాద్ పరుగెత్తుకొచ్చి 'దైవప్రవక్తా (సం)! నేను మీ ప్రతి సలాముకూ జవాబు పలుకుతూనే ఉన్నాను. కాని మీ సలాం శుభాలను మరింత ఎక్కువ దోచుకోవాలనే ఉద్దేశంతో నేను కావాలనే మెల్లిగా సమాధానం ఇచ్చాను. దైవప్రవక్తా (సం)! నా తల్లిదండ్రులు మీ కోసం సమర్పితం. నా ఇంట్లోకి రండి' అంటూ సాదరంగా పిలిచారు. అప్పుడు దైవప్రవక్త (సం) ఆ ఇంట్లోకి ప్రవేశించారు. సాద్ ఆయన (సం) ముందు పళ్ళెంలో కొన్ని ఎండు ద్రాక్షాపండ్లు పెట్టి తినండి అన్నారు. దైవప్రవక్త (సం) వాటిని తిని ఇలా దుఆ చేశారు-

"అకలత ఆమకుముల్ అబ్రారు వసల్లత్ అలైకుముల్ మలాయికతు వ అఫ్తర ఇందుకుముస్సాయిమూన్."

(మీ ఆహారం మంచివారు తినాలి. మీ కోసం దైవదూతలు ప్రార్థన చేయాలి. ఉపవాసాలు పాటించేవారు మీ వద్ద ఉపవాస విరమణ చేయాలి) (అహ్మద్, తహావీ, ఇబ్నెమాజ, బహీఖీ, తిబ్రాని)

ఈ దుఆలో దైవప్రవక్త (సం) ఉపవాసం పాటించేవారు మీ వద్ద ఉపవాస విరమణ చేయాలని ప్రార్థన చేశారు. అంటే ఉపవాసం పాటించేవారు

మీ ఇంట్లో భోజనం చేసి, ఉపవాస పుణ్యఫలం మీకు లభించే అవకాశాన్ని, భాగ్యాన్నీ దైవం మీకు ప్రసాదించాలని అర్థం

షరీఅత్‌కు, సున్నత్‌కు వ్యతిరేకమైన పనులు మానుకోవాలి

వివాహ వేడుకల సందర్భాల్లో ఈనాడు రకరకాల దురాచారాలు, దుష్ట సంప్రదాయాలు పాటించబడుతున్నాయి. ఇవన్నీ ప్రవక్త (సం) సంప్రదాయాలకు, ఇస్లామీయ షరియత్‌కు పూర్తిగా వ్యతిరేకం. ముస్లింలందరూ ఇలాంటి అర్థంపర్థంలేని సంప్రదాయాలకు దూరంగా ఉండడం తప్పనిసరి. 'ప్రవక్త (సం) సంప్రదాయం' (సున్నతె నబవి) 'షరిఅత్' (ఇస్లామీయ ధర్మశాస్త్రం) అంటే ఏమిటో తెలియని నామమాత్రపు ముస్లింలను కాస్సేపు పక్కన పెడితే, అన్నీ తెలిసి కూడా కావాలని ఇలాంటి అనాచారాలు పాటించే ముస్లింలను ఏమనాలి? ఈ చిరుపుస్తకంలో షరిఅత్‌వ్యతిరేక విషయాలన్నీ చర్చించడం సాధ్యం కాదుగాని, కొన్ని విషయాలను మాత్రం సూచన ప్రాయంగానైనా తెలుసుకుందాం.

(1) అన్నిటికంటే ముఖ్యమైనది వరకట్న దురాచారం. చదువుకున్న, ధర్మం తెలిసిన ముస్లింలలో కూడా ఇది అంటురోగంలా తీవ్రంగా ప్రబలి పోయింది. షరిఅత్ జ్ఞానం ఉన్న ముస్లింలు కూడా ఈ నీచానికి ఒడిగడ్తున్నారు. వరకట్నశాపం మూలంగా వేలాదిమంది యువతులు వయసు పైబడుతున్నా పెళ్ళిళ్ళు జరక్క, అలాగే మగ్గిపోతున్నారు. దీని ఫలితంగా సంభవించే చెడులను గురించి వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అందరికీ తెలిసిన విషయమే.

(2) బాజా భజంత్రీలు, మ్యూజికల్ నైట్లు, అశ్లీల పాటలు, అసభ్య కరమైన డ్యాన్సులు ముస్లిం సమాజంలో కూడా సాగుతున్నాయి. ఇవన్నీ ఒక భయంకర శిక్ష వైపుకు గొనిపోతున్నాయనే స్పృహ కూడా ఉండడం లేదు.

(3) విలాసవంతమైన విందులు, వేలాది మంది అతిథులు, హల్దీల, మేంధీలు జల్వాలు ఇవి కూడా వినాశం వైపుకు గొనిపోయేవే.

ఇంతకుముందు పేర్కొన్నట్లు, ప్రవక్త కాలంలో సహాబీల వివాహాలు జరిగిన విషయం స్వయంగా దైవప్రవక్త (సం)కు కూడా తెలిసేది కాదు. ఫలానా సహచరుడి వివాహం జరిగిందని ఆ తరువాత తెలిసేది. అంటే దైవప్రవక్త (సం)కు కూడా పెళ్ళి సంగతి తెలపడం, ఆయన్ని విందుకు ఆహ్వానించడం అవసరమనే భావనే ఉండేది కాదన్న మాట. ఆ కాలంలో మదీనా ఏమంత పెద్దపట్టణం కూడా కాదు. ఈనాడు ఖరీదైన వెడ్డింగ్ కార్డులు ముద్రించి వేలాది రూపాయలు దుబారా చేయడం జరుగుతోంది.

(4) వివాహ సందర్భాల్లో ఇళ్ళను డెకొరేట్ చేయడానికి వింతవింత అలంకరణలు, లైటింగ్, అశ్లీలబొమ్మల వాడకం కూడా ఈనాటి ముస్లింలకు ఎబ్బెట్టుగా అనిపించడం లేదు. వివాహ తతంగాన్ని వీడియో తీయడం ఈనాడు తప్పనిసరి అయిపోయింది. ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పెళ్ళికూతురి, పెళ్ళికుమారుని ఇళ్ళలోకి ఎలాంటి సంకోచం లేకుండా ప్రవేశించడం, మహిళల వీడియో ఫోటోలు తీయడం రివాజై పోయింది.

కొన్ని ముస్లిం కుటుంబాల్లో వివాహానంతరం రిసెప్షన్ ఏర్పాటు చేసి వధూవరులను స్టేజ్‌పై కూర్చోబెట్టడం, ఊరువాడంతా వధూవరుల్ని దర్శించు కొని కానుకలు సమర్పించుకోవడం, యువతీ యువకులు మైక్‌లు పట్టుకొని స్టేజ్‌పై నర్తించడం లాంటివి కూడా చేస్తుంటారు. ఇస్లాం ధర్మంలో మరీ ఈ విధంగా స్త్రీ పురుషులు ఒకరినొకరు రాసుకుంటూ తిరగడం, మహిళలు భోజనాలు చేస్తున్నప్పుడు, పర పురుషులు వీడియోలు తీయడం ధర్మసమ్మతం కాదు. ముస్లింలు అందునా చదువుకున్నవారు, ధర్మాన్ని అనుసరించేవారు గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

(5) పెళ్ళికి ముందు లేదా పెళ్ళి సమయంలో వరుడికి బంగారు ఉంగరం తొడిగించే దురాచారం కూడా ఉంది. కాని పురుషులు బంగారం ధరించడం హరాం అని ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

భార్య పట్ల ప్రేమానురాగాలు కలిగిఉండడం వాజిబ్

భార్యను ప్రేమతో చూసుకోవడం, ఆమెపట్ల సదభిప్రాయం, సత్ప్రవర్తన లతో మసలుకోవడం వాజిబ్ (తప్పనిసరి). ఆమెపట్ల దురుసుగా వ్యవహరిం చడం, అమానుషంగా ప్రవర్తించడం హరాం (నిషిద్ధం). ఈనాడు ముస్లింలలో 95% స్త్రీలు పీడనకు గురవుతున్నారు. అక్కడక్కడా పురుషుల్ని పీడించే స్త్రీలు ఉన్నప్పటికీ వారిశాతం చాలా తక్కువ. అయితే స్త్రీలను వేధించే పురుషుల్లో అందరూ అజ్ఞానులు, మూర్ఖులు అనుకుంటే పొరపాటే. ఉన్నత విద్యా వంతులు, షరీఅత్ తెలిసిన పండితులు, సభ్యసమాజంలో గౌరవ మర్యాదలతో ఉండే పురుషపుంగవులే అధికం అంటే అతిశయోక్తి కాదు.

దైవప్రవక్త (సం) తమ వీడ్కోలుహజ్ (హజ్జతుల్‌విదా) ప్రసంగంలో ఇలా ఉపదేశించారు:

(అ) "ప్రజలారా! స్త్రీల పట్ల కారుణ్యంతో, సత్ప్రవర్తనతో మసలుకోండి. వారు మీ ఆధీనంలో ఉన్నారని మితిమీరి ప్రవర్తించకండి. బాగా వినండి. మీ భార్యలపై మీకు ఎలా హక్కుందో, అలా వారికీ మీపై హక్కుఉంది. వారిపై మీకున్న హక్కేమిటంటే, మీకు నచ్చని వారిని వారు మీ ఇళ్ళలోకి రానివ్వకూడదు. వారిని మీ పడకలపై కూర్చోనివ్వ కూడదు. జాగ్రత్త! మీపై వారి హక్కు ఏమిటో తెలుసా? మీరు వారికి తిండీ బట్ట విషయంలో ఎలాంటి లోటూ రానివ్వకూడదు. వారి అవస రాలు తీర్చాలి. వారిని సంతోషపెట్టాలి. వారితో మంచిగా, చెలిమిగా వ్యవహరించాలి." (తిర్మిజీ, ఇబ్నెమాజ)

(ఆ) మరో సందర్భంలో దైవప్రవక్త (సం) ఇలా ఉపదేశించారు:

"మీ భార్యల పట్ల ఉత్తముడైనవాడే మీలో అందరికంటే ఉత్తముడు. నేను నా భార్యల పట్ల మీ అందరిలోకెల్లా ఉత్తముణ్ణి".

(తహావి, తిర్మిజీ, దారిమి, అహ్మద్)

(ఇ) "ఎవరి ఆచరణలు ఉన్నత ప్రమాణాలతో ఉంటాయో వారే విశ్వాసుల్లో పరిపూర్ణ విశ్వాసులు. భార్యల పట్ల మంచిగా వ్యవహరించే వారు వారికన్నా పరిపూర్ణ విశ్వాసులు." (తిర్మిజీ, అహ్మద్)

(ఈ) "నీతి, న్యాయం, ధర్మాలను పాటించేవారు ప్రళయదినాన ధగ ధగ లాడే కాంతివంతమైన ఆసనాలపై కూర్చుంటారు."

తమ అధికారాల్లో, తమ నిర్ణయాల్లో, తమ భార్యలపట్ల వ్యవహార శైలిలో, తమకప్పగించిన మరే విషయంలోనయినా సమతౌల్యాన్ని, బాధ్యతా భావాన్ని విస్మరించకుండా తగిన న్యాయం చేసేవారు, ప్రళయదినాన కాంతి వంతమైన సింహాసనాలపై కూర్చొని ఉంటారు.

భార్యల పట్ల సత్ప్రవర్తనతో మెలిగే, వారి గౌరవానికి, వ్యక్తిత్వానికి భంగం రాకుండా చూసుకునే విషయంలో దైవప్రవక్త (సం) మనకు ఎంతో ఆదర్శనీయులు. ఆయన తన భార్యలతో ఎంత చక్కగా జీవితం గడిపారో తెలిపే విషయాలు సీరత్, హదీసు గ్రంథాల్లో ఎన్నో ఉన్నాయి.

హజ్రత్ ఆయిషా (రజి) ప్రవక్త (సం) భార్యలందరిలో పిన్న వయస్కురాలు. అందువల్ల దైవప్రవక్త (సం) ఆమె పట్ల ఎంతో ఓపికగా, ప్రేమగా, లాలనగా వ్యవహరించేవారు. దీన్నిబట్టి పిన్నవయస్కురాలైన, అనుభవంలేని భార్య పట్ల భర్త ఓపికతో, ప్రేమతో మనలుకోవాలని తెలుస్తోంది. ఆమె పిల్లచేష్టల వల్ల ఏదైనా ఇబ్బంది కలిగితే భర్త సహనం వహించాలి. అంతేగాని తాను భర్తనన్న అహంకారంతో ఆమెపట్ల దురుసుగా ప్రవర్తించకూడదు. ప్రేమగా, లాలనగా ఆమెకు నచ్చజెప్పాలి.

కొన్ని హితవులు

ఈ పుస్తకం ముగించేముందు భార్యాభర్తలకు కొన్ని హితోపదేశాలు చేయడం అవసరమని భావిస్తున్నాము.

(1) ఖుర్‌ఆన్, హదీసుల్లో ఉన్న విషయాలను ఇద్దరూ సంతోషంగా, విధేయతాభావంతో పాటించడానికి ప్రయత్నించాలి. దేవుడు తన గ్రంథంలో ఇలా సెలవిస్తున్నాడు: "దేవుడు, దైవప్రవక్త చేసిన ఏ నిర్ణయాన్నీ ప్రశ్నించే అధికారం ముస్లిం పురుషులకు గాని, స్త్రీలకు గాని లేదు. దేవునికి, దైవప్రవక్తకు అవిధేయత చూపేవారే నిజానికి నష్టపొయ్యేవారు." (అహ్‌జాబ్:33)

(2) దేవుడు భార్యాభర్తలపై విధించిన బాధ్యతలను ఇద్దరూ సక్రమంగా నిర్వర్తించాలి. ఒండొకరి హక్కులు, బాధ్యతలను గుర్తెరిగి మసలుకోవాలి.

దైవప్రవక్త (సం) ఆదర్శజీవితాన్ని ముందుంచుకొని, దాని వెలుగులో తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలి. దేవుడు, ఆయన ప్రవక్త చూపిన మార్గంలో నడచుకునేవారికి దేవుడు పరిశుద్ధ జీవితం గడిపే భాగ్యం ప్రసాదిస్తాడు. ఆయన ఖుర్‌ఆన్‌లో ఇలా అంటున్నాడు: "స్త్రీలైనా, పురుషులైనా విశ్వాసులయి ఉంటే మేము వారికి ప్రపంచంలో పరిశుద్ధజీవితం గడిపే భాగ్యం అనుగ్రహిస్తాము. పరలోకంలో కూడా అలాంటివారికి వారి సత్కర్మలకు తగిన ప్రతిఫలం బహూకరిస్తాము." (నహ్ల్ : 97)

(3) భార్య సాధ్యమైనంత వరకూ మంచిపనులలో తన భర్తకు విధేయించాలి. ఈ విషయంలో చాలా హదీసులున్నాయి.

(అ) "భర్త ఇంట్లో ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా నఫిల్‌రోజా పాటించడంగాని, అతనికి నచ్చనివారిని ఇంట్లోకి అనుమతించడం గాని చేయడం ధర్మసమ్మతం కాదు."

(బుఖారి, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ)

(ఆ) "భర్త తన భార్యను పడకపైకి పిలిచినప్పుడు ఆమె నిరాకరించ కూడదు. (ఏదైనా కారణంఉంటే తప్ప) అలా నిరాకరించడం వల్ల భర్త ఆగ్రహంతో ఆ రాత్రి ఒంటరిగా గడిపినట్లయితే, దైవదూతలు తెల్ల వార్లూ ఆమెను శపిస్తూ ఉంటారు." మరొక హదీసులో 'భర్త సంతో షించనంతవరకు' అని ఉంది. (బుఖారి, ముస్లిం, అబూదావూద్)

అంటే ఏకారణం లేకుండా భార్య భర్త పిలుపుని తిరస్కరించకూడదు. ఏదైనా కారణముంటే అది వేరే విషయం. ఉదాహరణకు బహిష్టు కాలం లేక అనారోగ్యం. అప్పుడామె కారణాన్ని భర్తకు చెబితే సరి పోతుంది. చెప్పినా వినకపోతే భర్త పాపాత్ముడవుతాడు. ఆ తప్పులో ఈమెకేమీ భాగం ఉండదు.

(ఇ) "ఎవరి అధీనంలో ముహమ్మద్ ప్రాణముందో ఆ శక్తిస్వరూపుని సాక్షి! భర్త హక్కుల్ని సక్రమంగా నెరవేర్చనంత వరకూ ఏ భార్యా దేవుని హక్కుల్ని కూడా నెరవేర్చలేదు. ఒకవేళ అతను ఒంటె జీను పైకి రమ్మని పిలిచినా ఆమె తిరస్కరించకూడదు.

(ఇబ్నెమాజ, అహ్మద్, ఇబ్నెహబ్బాన్, హాకం)

(ఈ) ఏ స్త్రీఅయినా ప్రతి రోజూ ఐదుపూటలా నమాజు ఆచరిస్తూ, రమజాన్ రోజాలు పాటిస్తూ, తన మానాన్ని కాపాడుకుంటూ, భర్తవిధేయతలో జీవితం గడిపితే ఆమె తాను కోరుకున్న ద్వారం గుండా స్వర్గంలోకి ప్రవేశించవచ్చు. (అహ్మద్, తిబ్రాని, ఇబ్నెహబ్బాన్)

ఒక స్త్రీ ఒక పురుషుని సంబంధంవల్ల కుటుంబం ఉనికిలోకి వస్తుంది. కుటుంబాలు విస్తృతమైతే సమాజం ఏర్పడుతుంది. ఈనాడు కూడా దైవాన్ని విశ్వసించే స్త్రీపురుషులు ఇస్లామీయ బోధనలను సంతోషంగా, చిత్తశుద్ధితో ఆచరిస్తే మరోసారి ముహమ్మద్ ప్రవక్త (సం) కాలంనాటి అసమానతలు, భేద భావాలు, ఉచ్చనీచాలులేని సుందరసమాజం ఉనికిలోకి వస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ప్రచురణలు

	పుస్తకం పేరు	రూ.
1.	దివ్యఖుర్‌ఆన్	270
2.	ఖుర్‌ఆన్ అవగాహనం (30వ భాగం)	200
3.	దివ్యఖుర్‌ఆన్ (30వ భాగం)	25
4.	హదీసు వెలుగు	(స్టాకులో లేదు)
5.	హదీసు వెలుగు (అరబీ మూలంతో)	80
6.	ప్రవక్త ప్రవచనం (అరబీ మూలంతో)	80
7.	ఇస్లామీయ జీవన సరళి	80
8.	మహాప్రవక్త ముహమ్మద్ (సలసం)	50
9.	ఇస్లాం అపోహల మబ్బుల్లో	80
10.	ఇదియే ఇస్లాం	40
11.	నేను ఆరాధించే ఇస్లాం	30
12.	వెన్నెల తెరలు	24
13.	సందేహాలు-సమాధానాలు	25
14.	జుమా ప్రసంగాలు	75
15.	సంకెళ్ళు	24
16.	ప్రభువు పిలుస్తున్నాడు	25
17.	ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు	12
18.	ధర్మపథంలో జీవనరథం	13
19.	ఇస్లాం శిక్షణ	25
20.	ఆరాధనలు	10
21.	నమాజ్ పుస్తకం	9
22.	ఇస్లామ్ ప్రవక్త ముహమ్మద్	8
23.	ఇస్లామ్ మరియు అజ్ఞానం	10
24.	సాక్ష్యం మానవాళి సమక్షంలో	10
25.	ఇస్లాం రాజకీయ సిద్ధాంతం	5
26.	హేతువు కాంతిలో దైవప్రవక్త	8
27.	ప్రవక్త సందేశం	6
28.	ఖుర్‌ఆన్ అవగాహనకు మూలసూత్రాలు	12
29.	భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా?	8
30.	అంటరానితనం	10
31.	ఆదర్శమూర్తి	8
32.	శ్రేయస్కరమార్గం	10
33.	మరణానంతర జీవితం	6
34.	ధర్మ సంస్థాపనం	8

	పుస్తకం పేరు	రూ.
35.	నమాజ్	7
36.	ఇస్లాం పరిచయం	10
37.	ముఖ్య హితవులు	8
38.	కారుణ్య వ్యవస్థ	10
39.	దివ్యఖుర్‌ఆన్ ముహమ్మద్ రచనకాదు	6
40.	పరదా ప్రగతికి ప్రతిబంధకమా?	6
41.	యదార్థమేది?	6
42.	దైవ నియమావళి	6
43.	లోకశాంతి	10
44.	మతము - రాజకీయం	3
45.	నిర్మాణం - విచ్ఛిన్నం	10
46.	ముస్లిం పర్వనల్ లా	10
47.	ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్ 1వభాగం)	15
48.	ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్ 2వ భాగం)	15
49.	ఆరాధనల వాస్తవికత (ఖుత్బాత్ 3వ భాగం)	18
50.	జకాత్ వాస్తవికత (ఖుత్బాత్ 4వ భాగం)	12
51.	హజ్ వాస్తవికత (ఖుత్బాత్ 5వ భాగం)	12
52.	కలిమయే తయ్యిబా అర్థం	8
53.	అల్ ఫాతిహా (తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్)	6
54.	ఇస్లామీ మతధర్మం	8
55.	పెట్టుబడిదారీ-సామ్యవాదం-ఇస్లాం	8
56.	ఇస్లాం దృష్టిలో మద్యనిషేధం	10
57.	ధర్మపథం	8
58.	సత్యధర్మం	10
59.	ఖురానీ గాథలు	10
60.	దైవప్రవక్తలు (1వ భాగం)	8
61.	దైవప్రవక్తలు (2వ భాగం)	8
62.	దైవప్రవక్తలు (3వ భాగం)	8
63.	దైవప్రవక్తలు (4వ భాగం)	10
64.	నీతి కథలు (1వ భాగం)	6
65.	నీతి కథలు (2వ భాగం)	8
66.	నీతి కథలు (3వ భాగం)	10
67.	నీతి కథలు (4వ భాగం)	10
68.	ఈ తల్లి ఒడిలో...	8

	పుస్తకం పేరు	రూ.
69.	బుహ్రా ఉత్తరాలు	5
70.	ప్రియమైన అమ్మకు...	8
71.	తీర్పులు	10
72.	విరిసిన మొగ్గలు	10
73.	మణిహారం (1వ భాగం)	10
74.	మణిహారం (2వ భాగం)	10
75.	మహనీయుల బాట (1వ భాగం)	10
76.	మహనీయుల బాట (2వ భాగం)	16
77.	నికాహ్ ప్రసంగం	2
78.	జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (1వభాగం)	16
79.	జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (2వ భాగం)	15
80.	జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర (3వ భాగం)	35
81.	దివ్యగ్రంథంలో దైవప్రవక్త	10
82.	దైవదాస్యమే మానవ ఔన్నత్యం	10
83.	మానవ హక్కులు	10
84.	జాతీయ సమైక్యత	9
85.	ఇస్లాం ప్రబోధిని (మొదటి భాగం)	18
86.	ఇస్లాం ప్రబోధిని (రెండవ భాగం)	18
87.	ఇస్లాం ప్రబోధిని (మూడవ భాగం)	25
88.	ఇస్లాం ప్రబోధిని 4వ భాగం	30
89.	బైబిల్‌లో ముహమ్మద్	10
90.	మానవులు - సమస్యలు	16
91.	దైవ మార్గంలో సతత సమరం - జిహాద్	10
92.	ప్రియ ప్రవక్త (సలసం)	10
93.	మానవసేవ	8
94.	టెర్రరిజం-ఇస్లామీయ బోధనలు	15
95.	మాటల ముత్యాలు	35
96.	హజ్రత్ సాలమ్ (రజి)	8
97.	సామాజిక న్యాయం ఇస్లాంలోనే సాధ్యం	8
98.	ఇస్లామీయ పరిభాషలో జిహాద్	35
99.	రండి! ఈ ప్రపంచాన్ని మారుద్దాం!	20
100.	భారతీయ సమాజంలో పరమత సహనం	20
101.	నవయుగం నవతరం	8
102.	భారత దేశంలో ఇస్లామీ సందేశం	15

పుస్తకం పేరు	రూ.
103. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం	20
104. సత్యాన్వేషణ	15
105. మానవుల్లో సోదరభావం	8
106. శాంతి ఎలా స్థాపితమవుతుంది?	12
107. పరలోక భావన భారతీయ సాంప్రదాయాలు	10
108. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి)	12
109. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజమ్ (రజి)	15
110. హజ్రత్ ఉస్మాన్ గని (రజి)	15
111. హజ్రత్ అలీ (రజి)	15
112. ప్రవక్త (సలసం)వారి ప్రాణమిత్రులు	25
113. అమెరికాలో నవ ముస్లిముల వాస్తవ గాథలు	15
114. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి?	8
115. నిన్ను నీవు తెలుసుకో	10
116. స్వీయ సంస్కరణ	10
117. బాలశ్రామికులు	10
118. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు	10
119. దైవదౌత్యం ముగింపు	15
120. ధర్మపథంలో అవరోధాలు	12
121. హజ్రత్ ఆయెషా (రజి)	30
122. ఎడారిపువ్వు	70
123. మానవులంతా ఒక్కటే	8
124. మధురమైన మాటలు	10
125. తూరుపుతారా	30
126. ఖుర్ఆన్ 24 ఆయత్‌లు-అభ్యంతరాలు, వాస్తవికత	12
127. ఖుర్ఆన్ అవగాహనం (మొదటి సంపుటం)	150
128. హజ్ పరమార్థం	8
129. ఒక మనిషి రెండు వైఖరులు	8
130. క్యాంపస్ గైడ్ (ఎస్.ఐ.ఓ.)	50
131. తెలుగు అధికార భాష కావాలంటే	40
132. ఖుర్ఆన్ దైవగ్రంథం	15
133. దానా హకీం	12

32